TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 350 ఆదివారం 27-07-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 2 వెల : 5 రూ/.

## సిగాచి బాధితులకు న్యాయం చేయాలి: హైకోర్టులో పిల్

**పటాన్‌చెరు రూరల్, జూలై 26:** పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమలో గత నెల 30న జరిగిన పేలుడు ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని కోరుతూ 'సైంటిస్ట్స్ ఫర్ పీపుల్' సంస్థ వ్యవస్థాపకుడు కలపాల బాబూరావు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మందితో సహా మరణించిన 54మంది కార్మికుల కుటుంబాలకు, గాయపడిన 28 మంది కార్మికులకు సీఎం, పరిశ్రమ యాజమాన్యం ప్రకటించిన పూర్తి పరిహారాన్ని వెంటనే చెల్లించాలని అందులో కోరారు. పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. 8 మంది కార్మికుల మృతదేహాలు లభ్యం కానప్పటికీ, వారిని మరణించిన వారిగానే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు.

## సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌గా శబరి ఎక్స్‌ప్రెస్



**హైదరాబాద్ సిటీ, జూలై 26:** సికింద్రాబాద్–త్రివేంద్రం మధ్య నడిచే శబరి ఎక్స్‌ప్రెస్ వేగాన్ని పెంచి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెసగా మార్చేందుకు రైల్వేబోర్డు ఆమోదం తెలిపింది. ఈ మార్పును సెప్టెంబరు 29వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రస్తుతం శబరి ఎక్స్‌ప్రెస్ 17229/17230 నంబర్లతో నడుస్తుండగా.. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెసకు కొత్తగా 20629/20630 నంబర్లను కేటాయించారు. ఈ రైలు వేగాన్ని పెంచడంతోపాటు దాని వేళల్లోనూ మార్పులు చేశారు. ప్రస్తుతం శబరి ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 12.20 గంటలకు బయల్దేరుతుండగా.. సెప్టెంబరు 29నుంచి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.25 గంటలకు బయల్దేరనుంది.

# అన్నీ స్విగ్గీ పొలిటిక్స్!

## తమకు కావాల్సింది ఎక్కడ దొరుకుతుందనే చూస్తున్నారు

**సిద్ధాంతాల కోసం పాటుపడే నేతలు తగ్గిపోయారు**

**మేనేజ్‌మెంట్ రాజకీయాలే నడుస్తున్నాయి**

**ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రమాదకరం**

**కార్యకర్తలు పోయి వలంటీర్ల వ్యవస్థ వస్తోంది**

**ప్రస్తుత రాజకీయాలపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు**

**జైపాల్‌రెడ్డి పురస్కారాల ప్రదానోత్సవంలో ప్రసంగం**

**పీవీ తర్వాత అంత గొప్ప రాజకీయాలు జైపాల్‌వే**



**హైదరాబాద్/షాద్‌నగర్, జూలై 26:** ఒకప్పటి ఆదర్శవంతమైన రాజకీయాలు పోయి ఇప్పుడంతా స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తమకు కావాల్సినది ఎక్కడ దొరుకుతుంది, ఎక్కడ త్వరగా డెలివరీ చేస్తారని చూస్తున్నారే తప్ప సిద్ధాంతాల కోసం పాటుపడేవారు తగ్గిపోయారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక విలువలు తగ్గిపోయాయని... మేనేజ్‌మెంట్ రాజకీయాలే ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో కార్యకర్తలు పోయి వలంటీర్ వ్యవస్థ వస్తోందని... కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్‌కు ప్రమాదకరమని చెప్పారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు సహేతుక సూచనలు చేస్తే తీసుకోవడానికి తమకు ఎలాంటి ఇబ్బంది లేదని.. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని రేవంత్ చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 'జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డుల' ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అవార్డులను అందజేసి, మాట్లాడారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి నిలువెత్తు శిఖరమని కొనియాడారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్‌రెడ్డి అని, చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. "జైపాల్‌రెడ్డి పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు.

## 'ప్లీజ్.. మమ్మల్ని కాపాడండి'

**లారీ చక్రాల కింద ఇరుక్కుపోయిన బీటెక్ విద్యార్థిని ఆర్తనాదాలు**

**షాద్‌నగర్‌లో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ట్యాంకర్ లారీ**

**తండ్రీకూతుళ్ల దుర్మరణం**

**షాద్‌నగర్, జూలై 26 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మరణించారు. అయితే, లారీచక్రాల మధ్య ఇరుక్కుపోయిన కూతురు(బీటెక్ విద్యార్థిని) మృత్యువుతో పోరాడుతూ.. 'ప్లీజ్ మమ్మల్ని కాపాడండి' అంటూ ఆర్తనాదాలు పెట్టడం అక్కడున్న వారి హృదయాలను కలచివేసింది. షాద్‌నగర్‌కు చెందిన మశ్చేందర్ (48) రియల్ ఎస్టేట్ వ్యాపారి కాగా ఆయన ఏకైక కుమార్తె మైత్రి(23) శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతోంది. ఎప్పట్లాగే శనివారం ఉదయం కుమార్తెను బస్టాండ్‌లో దింపేందుకు మశ్చేందర్ ద్విచక్రవాహనంపై బయలు దేరగా.. షాద్‌నగర్ కూడలిలో ఆయిల్ ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మశ్చేందర్ అక్కడికక్కడే మరణించగా.. తీవ్రంగా గాయపడిన మైత్రి లారీ వెనుక చక్రాల మధ్య ఇరుక్కుపోయింది. కొన ఊపిరితో ఉన్న మైత్రి.. 'మమ్మల్ని కాపాడండి.. మా కుటుం బ సభ్యులకు సమా చారం ఇవ్వండి' అని అక్కడున్న వారిని వేడుకుంది. ఓ బుక్‌స్టాల్ యజమాని మైత్రి ఫోన్ తీసుకుని ఆమె కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చే యత్నంలో ఉండగా.. మైత్రి స్నేహితురాలి నుంచి ఫోన్ వచ్చింది. బుక్‌స్టాల్ యజమాని.. ఆమెకు పరిస్థితిని వివరించగా.. ఆమె మైత్రి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. వారు ఘటనాస్థలికి చేరే లోపే మైత్రి కూడా ప్రాణాలు కోల్పోయింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కరీంనగర్‌లో రాజకీయాలు చేయను

**పొన్నంతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తా**

**కేంద్ర మంత్రి సంజయ్**



**హుస్నాబాద్, జూలై 26** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాజకీయాలు చేయబోనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. శనివారం ఆయన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మోదీ గిఫ్ట్ పేరిట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు మంత్రి పొన్నం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## గోదావరి జలాలను దూరం చేసే కుట్ర

**చంద్రబాబుకు అతి పెద్ద కోవర్టు రేవంత్**

**మా కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు**

**పోలీసులకు మెదడుందా? గడ్డి తింటున్నరా?**

**బీఆర్‌ఎసవీ రాష్ట్ర సదస్సులో కేటీఆర్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్ సిటీ, జూలై 26:** గోదావరి జలాలను తెలంగాణకు శాశ్వతంగా దూరం చేసే కుట్ర జరుగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 1486 టీఎంసీల నికర జలాల్లో 968 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చాక, ఏపీలో ఏ ప్రాజెక్టు కట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని తెలిపారు. ఈ మేరకు గోదావరి జలాల విషయంలో కేంద్రం అవార్డు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. "మన మెడ మీద కత్తి పెట్టి.. నెల రోజుల గడువు పెట్టి తెలంగాణ జల హక్కులకు పిండం పెట్టే కుట్రను రేవంత్, చంద్రబాబు కలిసి అమలు చేస్తుంటే మౌనంగా ఉందామా? కేంద్రం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నా ఊరుకుందామా?" అని ప్రశ్నించారు. ఉప్పల్ సమీపంలోని మల్లా పూర్‌లో శనివారం నిర్వహించిన బీఆర్‌ఎసవీ రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎసపై ముప్పేట దాడి జరుగుతోందని, కేసీఆర్, గులాబీ జెండాను గెలవనీయవద్దనే కుట్రపూరిత ఎజెండా అమలవుతోందని తెలిపారు. తెలంగాణలో పనులన్నీ చంద్రబాబు కోవర్టులు చేస్తున్నారని కాంగ్రెసకు చెందిన ఓ ఎమ్మెల్యేనే చెప్పారని తెలిపారు. చంద్రబాబుకు అతిపెద్ద కోవర్టు రేవంత్‌రెడ్డేనని ఆరోపించారు. తన శిష్యుడు ఏం చెప్పినా వింటాడని చంద్రబాబు అనుకుంటున్నారని, కానీ.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు కేసీఆర్ ఉన్నారన్న సంగతిని మర్చిపోతున్నారని అన్నారు. ఏ అనుమతి లేకుండా బనకచర్ల కడతాం.. కమీషన్లు పంచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

## క్యాబినెట్ తరువాతే..

# 'స్థానికం'పై స్పష్టత!

**గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్.. కేంద్రానికి పంపిన బిల్లులు పెండింగ్‌లోనే**

**వీటిపై మంత్రివర్గంలో కీలక చర్చ..**



**హైదరాబాద్, జూలై 26:** బీసీ రిజర్వేషన్ల ఖరారు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మధ్య పడిన పీటముడిపై క్యాబినెట్ తరువాత ఒక స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం–2018 సెక్షన్ 285(ఏ)ను సవరిస్తూ ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపింది. దానికి ఇంకా ఆమోదం రాలేదు. మరోవైపు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి పెంచేందుకు అ సెంబ్లీలో ఆమోదించి రెండు బిల్లులను పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదించడంతో పాటు వాటిని రాజ్యాంగంలోని షెడ్యుల్ 9లో చేర్చాలని కోరుతూ కేంద్రానికి పంపింది. ఇది ఇప్పట్లో తేలే అవకాశాల్లేవు. అదే సమయంలో రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు సూచించిన గడువు శుక్రవారంతో పూర్తయింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు–బీసీ రిజర్వేషన్లపై ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న దానిపై ప్రభుత్వం సోమవారం నిర్వహించే మంత్రివర్గంలో చర్చించనుంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఒక గడువు విధించింది. జూలై 25 నాటికి స్థానిక ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్లను ఖరారు చేయాలని, సెప్టెంబరు 30లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది. అయితే జూలై 25 నాటికి రిజర్వేషన్లు ఖరారు కాలేదు. ఇదే అంశంపై కోర్టులో గతంలో పిటిషన్ వేసిన వారు మరోసారి కోర్టుకు వెళ్లి.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు కాలేదని తెలిపే అవకాశం ఉంది. అదే జరిగితే కోర్టు కూడా దాని మీద ఈసారి కచ్చితమైన ఆదేశాలిచ్చే అవకాశాలున్నాయి. కాగా రాష్ట్రంలో ఏడాదిన్నరకు పైగా స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి. ఈ క్రమంలో స్థానిక ఎన్నికలు, మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు పెట్టాలన్న డిమాండ్లు కొలిక్కిరావాలంటే పై రెండింటిలో ఏదో ఒకటి జరగాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## హక్కుల సంరక్షకులు న్యాయవాదులు

**ఎల్లప్పుడూ న్యాయం పక్షానే ఉండాలి: శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, జూలై 26 :** న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులు అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొనియాడారు. ప్రపంచ యవనికపై తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైదరాబాద్ 'ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్'గా మారుతోందని అన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్‌నెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025' హైదరాబాద్ ఎడిషన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. 'ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది.

# ఆర్మీలో సరికొత్త దళం.. రుద్ర

**భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్' ఏర్పాటు**

**సరిహద్దుల్లో 'భైరవ్' పేరుతో లైట్ కమాండో బెటాలియన్**

**ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి.. కార్గిల్ అమరులకు నివాళి**



**న్యూఢిల్లీ, జూలై 26:** కాలానుగుణంగా మారుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో సరిహద్దుల వద్ద శత్రుమూకల ఆటకట్టించేలా భారత ఆర్మీలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. ఈ దళం పేరు 'రుద్ర'. ఇందులో పదాతి దళం, యుద్ధ వాహనాలు, సాయుధ యూనిట్లు, డ్రోన్లు, ఫిరంగి దళం, ప్రత్యేక శిక్షణ పొందిన సైనికులు... ఇలా విభిన్న రకమైన దళాలు ఒక గ్రూప్‌గా ఉంటాయని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శనివారం వెల్లడించారు. కార్గిల్ విజయ్ దివస్(జూలై 26)ను పురస్కరించుకొని ఆయన ఈ ప్రకటన చేశారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను ఎదుర్కోవడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఈ 'ఆల్ ఆర్మ్ బ్రిగేడ్'ను రూపొందించినట్లు ఆయన వివరించారు. దీంతో పాటు, సరిహద్దుల్లో మెరుపు ఆపరేషన్ల కోసం 'భైరవ్' పేరుతో లైట్ కమాండో బెటాలియన్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ద్వివేది తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. కార్గిల్ అమర వీరులకు నివాళి అర్పించేందుకు 'ఈ–శ్రద్ధాంజలి' పేరుతో కొత్తగా యాప్‌ను విడుదల చేశారు. ఈ యాప్‌లో కార్గిల్ యుద్ధం, సైనికుల వీర గాథలు ఉంటాయన్నారు. కార్గిల్ విజయ్ దివ్‌సను పురస్కరించుకొని శనివారం రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్.. కార్గిల్ అమరవీరులకు నివాళు లర్పించారు. సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. "భారత సైనికుల అసాధారణమైన శౌర్యానికి కార్గిల్ విజయం ప్రతీక" అని ముర్ము అన్నారు. సైనికుల త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మోదీ కొనియాడారు.

**సిందూర్ తర్వాతనే రూపకల్పన**

భారతీయ సైనికుల కుటుంబాలకు చెందిన న్యాయ వివాదాల్లో సాయం కోసం కేంద్రం కొత్తగా 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన'ను తీసుకువచ్చింది. ఈ పథకం కింద కేంద్రప్రభుత్వం సైనికుల కుటుంబాలకు న్యాయ సాయం అందించనుంది. సైనికులు సరిహద్దులో విధులు నిర్వహించడం, తరచూ ఇళ్లకు వెళ్లడానికి వీలు కాని నేపథ్యంలో కేంద్రం ఈ కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దీన్ని ప్రకటించారు. శనివారం శ్రీనగర్‌లో జరిగిన ఓ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(నల్సా) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ ఈ పథకాన్ని ప్రారంభించారు.

**ప్రత్యేక పాఠ్యాంశంగా ఆపరేషన్ సిందూర్**

ఆపరేషన్ సిందూర్‌ను ప్రత్యేక పాఠ్యాంశంగా పెట్టాలని ఎన్‌సీఈఆర్‌టీ యోచిస్తోంది. పాఠ్య పుస్తకాల్లో భాగంగా కాకుండా విడిగా 8 నుంచి 10 పేజీలతో రెండు మాడ్యూల్స్‌లో విద్యార్థులకు అందించనుంది. మూడు నుంచి ఎనిమిదో తరగతి వరకు ఒకటి, 9 నుంచి 12వ తరగతి వరకు మరొక మాడ్యూల్‌ను అందిస్తారు. అత్యంత విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రత్యేక పాఠ్యాంశంగా పెట్టడం ద్వారా విద్యార్థులకు భారత సైనిక శక్తి గురించి పూర్తి స్థాయిలో తెలిసి వస్తుందని ఎన్‌సీఈఆర్‌టీ భావిస్తోంది. దీంతో పాటు శుభాంశు శుక్లా రోదసి యాత్ర, చంద్రయాన్–3, ఆదిత్య ఎల్–వన్, కోవిడ్–19, జీ–20 సదస్సు, డిజిటల్ ఇండియా తదితర అంశాలను కూడా ప్రత్యేక పాఠ్యాంశాలుగా పెట్టాలని యోచిస్తోంది.

# కేటీఆర్‌కు మతిభ్రమించింది

**తెలంగాణలో కాంట్రాక్టులు కొట్టేశానా?**

**రూ.1660 కోట్ల కాంట్రాక్టు నామినేషన్‌పైఎవరైనా ఇస్తారా?.. గతంలో మీరిచ్చారా?**

**బీజేపీ నేత, ఎంపీ సీఎం రమేశ్ ధ్వజం**

**రండి.. చర్చిద్దాం: కేటీఆర్**



**అనకాపల్లి/హైదరాబాద్ సిటీ, జూలై 26:** తెలంగాణ ప్రతిప్రతిపక్షం బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌పై బీజేపీ నేత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా సహా ఇతర వేదికలపై తనను ఉద్దేశించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్‌కు మతిభ్రమించిందని విమర్శలు గుప్పించారు. చట్ట బద్ధంగా, నిబంధనల మేరకు తమ 'రిత్విక్ సంస్థ' తెలంగాణలో పనులు దక్కించుకుందని రమేశ్ తెలిపా రు. ముఖ్యంగా రూ.1,660 కోట్ల విలువైన పనులను నామినేషన్ పద్ధతిలో తాను దక్కించుకున్నట్టు కేటీఆర్ ప్రచారం చేస్తున్నారని, కానీ.. ఇది ఎక్కడైనా సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తాను రుణాలు ఇప్పించినందుకే.. నామినేషన్ పద్ధతిలో పనులు ఇచ్చారన్న కేటీఆర్ వ్యాఖ్యలను రమేశ్ తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై కాంట్రాక్టు పొందానని చెప్పడం అవాస్తమన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు పనులు అప్పగించే సమయంలో ఎటువంటి నిబంధనలు పాటిస్తుందో పదేళ్లు మంత్రిగా చేసిన కేటీఆర్‌కు తెలియదా?. అని సీఎం రమేశ్ ప్రశ్నించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు ఢిల్లీలో తన ఇంటికి వచ్చిన కేటీఆర్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలని సీఎం రమేశ్ అన్నారు. సీబీఐ, ఈడీ దాడులు తమ వరకు రాకుండా చూడాలని, కవితను బయటకు తీసురావాలని కోరలేదా? అని ప్రశ్నించారు. ఈ పనిచేస్తే బీఆర్‌ఎసను బీజేపీలో విలీనం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కూడా వ్యాఖ్యానించారన్నారు. ఆ మాటలు మరిచిపోయారా? అని రమేశ్ నిలదీశారు. అన్ని విషయాలపైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

# బిఆర్ఎస్వి సదస్సుకు తరలి వెళ్లిన యువ నాయకులు

## వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన బజ్జూరి



**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 26,**
బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరగనున్న సదస్సుకు బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు గూగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో తరలి వెళ్లే వాహనాలకు జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరు పిచ్చిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామం నుంచి బయలుదేరి వెళుతున్న వాహనాలకు బజ్జూరు పిచ్చిరెడ్డి జండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపుమేరకు బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం ఉప్పల్ లోని మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్స్ లో జరగనున్న తెలంగాణ విద్యార్థి సదస్సుకు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘాలు హైదరాబాద్ తరలి వెళు న్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు ఎక్కువ సంఖ్యలో సీట్లు ఇచ్చి పోటీ చేసే విధంగా పార్టీ కసరత్తు చేస్తుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా యువత సిద్ధంగా ఉండాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ దృష్టిలో కూడా యువతకు ఎక్కువ సీట్లు ఇచ్చి గెలిపించాలని అన్నారని ఆయన తెలిపారు. సదస్సుకు వెళ్లిన వారిలో గుగులోతు రవినాయక్, బానోత్ రమేష్, మాలోత్ సూర్య నాయక్, జక్కుల సందీప్, బాదావత్ సురేష్, పేర్ల గణేష్, బానోత్ గణేష్, గుగులోతు సుమన్ తదితరులు ఉన్నారు.

# ఆగి ఉన్న గ్రానైట్ లారీని ఢీ కొట్టిన ఇసుక లారీ

## ఓవర్ లోడ్ తో ప్రమాద కరంగా వెళుతున్న లారీలు - చోద్యం చూస్తున్న మైన్స్ అధికారులు

**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 26,**
తిరుమల బాయిల్ రైస్ మిల్లు దగ్గరలో శుక్రవారం రాత్రి గ్రానైట్ లోడుతో ఆగి ఉన్న లారీని మహబూబాబాద్ నుంచి వస్తున్న ఇసుక లారీ వెనకనుంచి డికొట్టడంతో ఇసుక లారీ ముందు భాగం మొత్తం దెబ్బతినగా ప్రాణం నష్టం ఏమి జరగలేదని స్థానికులు పోలీసులు తెలిపారు మహబూబాబాద్ మండలంలోని తీగలవేణి గ్రామం లో ఉన్న క్వారీ నుంచి గ్రానైట్ బండలను తీసుకొని వస్తున్న బి04%ఖదీ% 0567 నెంబర్ గల లారీ తిరుమల బాయిల్ రైస్ మిల్ దాటిన తర్వాత వెనుక టైర్ పంచర్ కావడంతో రోడ్డు ప్రక్కన ఆపుకుని టైరు విప్పుతున్న క్రమంలో మహబూబాబాద్ వైపు నుంచి %ూ 07ఖఎ% 2888 నెంబర్ గల లారీ ఇసుకలోడుతో వస్తు, ఆగి ఉన్న గ్రానైట్ లారీని వెనుక నుండి గుద్దటంతో ఇసుక లారీ ఎడమ భాగం నుజ్జు నుజ్జు అయినట్లు స్థానికులు పోలీసులు తెలిపారు. ఈ యాక్సిడెంట్లో ప్రాణం నష్టం ఏం జరగలేదని తెలిపారు. శనివారం మధ్యాహ్ననికి ఎన్ హెచ్ 365 వారు లారీలను క్రేన్లతో తొలగించారు. బిబిబిఅధికలోడుతో వస్తున్న లారీలను ఆపకుండా మైన్స్ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు




మండిపడుతున్నారు. అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీలు గ్రానైట్ లారీలు యదేచ్ఛగా తిరుగుతున్నా కూడా పోలీసులు కానీ మైన్స్అ ధికారులు కానీ పట్టించుకోవటం లేదని రోడ్లు ధ్వంసం అవుతున్న కూడా అధికారులు చలనం లేకుండా చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రానైట్ ఇసక మట్టి లారీలను సీజ్ చేయాలని వేడుకుంటున్నారు.

# ప్రజలకు అందుబాటులో సీజనల్ వ్యాధులపై వైద్య సేవలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్



**తొవ్వ,ఖమ్మం ప్రతినిధి జూలై 26**
వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల ప్రబలుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వైద్య శాఖ, స్థానిక సీజేరియన్ ఆరోగ్య కేంద్రాల సమీక్ష సమావేశంలో ప్రజారోగ్యం కోసం ముందస్తు చర్యలపై మాట్లాడుతూ “సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. ఆరోగ్యశాఖ సమర్థవంతంగా స్పందించాలని ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షలు, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో, పట్టణ శివార్లలో పల్లెల్లో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపించవచ్చు. ఈ నేపథ్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs), ఉపకేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (CHCs) అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య పరీక్షలు ప్రత్యేక శిబిరాలువర్షకాలంలో విస్తరిస్తున్న వ్యాధులుడెంగీ,మలేరియా,టైఫాయిడ్,వైరల్ ఫీవర్ పైన ఉన్న వ్యాధుల నివారణకు ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రజల్లో అవగాహన పెంపొందించాలి.జనసామాన్యంలో రోగ నిరోధకత పెరగాలంటే క్లీన్ డ్రింకింగ్ వాటర్, పచ్చదనం, చెత్త నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలి. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలు బహిరంగ ప్రదేశాల్లో సాఫీగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలుగ్రామస్థాయిలో హెల్త్ వాలంటీర్ల సద్వినియోగంహెల్త్ క్యాంప్‌లు నిర్వహణ అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యం సహించదుప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు హాజరు కాని సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. “ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రథమ కర్తవ్యం” అని కలెక్టర్ అన్నారు

# స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకి టీ షర్ట్స్ వంపిణి



**తొవ్వ, ప్రతినిధి. జులై 26**
స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ, అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు 1996–97 తక్షశిల పబ్లిక్ SSC విద్యార్థులు రామసహాయం జయకర్ రెడ్డి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి,జడ్.పి.హెచ్.ఎస్ కంబాలపల్లి పాఠశాలలో విద్యార్థులకు ఉచిత టీ షర్ట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యులు లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా జి ఉప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం అన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యాయలు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భముగా పాఠశాల విద్యార్థుల కు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు వీరిని ఆదర్శం గా.తీసుకొని ఇంకా కొంత మంది ముందుకు రావాలాన్నారు తమ.సంస్థ ప్రభుత్వ పాఠశాల చదువే పేద పిల్లలకు సహాయం చేయడంలో తమ సంస్థ పని చేస్తుంది అన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి ఒకే డ్రెస్ కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని విద్యార్థులకు కూడా టీ షర్ట్స్ ఉండాలనే దృఢ సంకల్పంతో సాధ్యమైనంత వరకు అన్ని పాఠశాలలకు ఏకరూప టీ షర్ట్స్ ను అందజేయాలని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్ణయించుకుంది. దానిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీ షర్ట్స్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం సోహన్ బి శ్రీనివాస్ రావు, అవునూరి రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, ఝాన్సీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్ రాధిక సువర్ణ శ్రీజ , కవిత మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

## - ఎంఈఓ కాలేరు యాదగిరి



**తొవ్వ,కేసముద్రం, జూలై 26:**
బాలల గ్రంథాలయాలు ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని తాళ్ళపూసపల్లి కాంప్లెక్ సమావేశంలో కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి తెలియజేశారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి పఠన నైపుణ్యాలను మెరుగు పడుటకు గ్రంథాలయాలు దోహదపడతాయని అన్నారు. తాళ్ళపూసపల్లి కాంప్లెక్ హెడ్ మాస్టర్ కోట కనకయ్య పాఠశాల గ్రంథాలయాల వలన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. రిసోర్స్ పర్సన్ వట్నాల సత్యనారాయణ ఉపాధ్యాయులకు గ్రంథాలయ ఏర్పాటు ఉపాధ్యాయుల పాత్ర, బాలల గ్రంథాలయాల కమిటీ తదితర విషయాలు ఉపాధ్యాయులకు వివరించారు .సెక్రటరీ గోపాల శ్రీధర్ ఉపాధ్యాయులు గ్రంథాలయాల ఏర్పాటుకు ఏర్పాటు పట్ల ప్రత్యేక శ్రద్ధ ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిఆర్పి పద్మ, ఉపాధ్యాయులు రత్నమాల, ఉల్లి దీపిక, ప్రభాకర్, జెల్ల రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బావను హత్య చేసిన బావమరిది

## వివరాలను వెల్లడించిన డీఎస్పీ తిరుపతిరావు



**తొవ్వ ,కేసముద్రం, జూలై 26:**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఈనెల 23న భూమి తగాదాల విషయంలో సొంత బావను హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. డీఎస్పీ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొనకండ మల్లేష్ అతని భార్య ఉమా ఇరువురు కలిసి కొనకండ మల్లేష్ బావ అయిన కంకాల ఉప్పలయ్య (50) తన తండ్రి పేరు మీద ఉన్న మూడు ఎకరాల 10 గుంటల భూమిని నిందితుడు మల్లేష్ కి తెలియకుండానే ఉప్పలయ్య తన పేరు, తన భార్య పేరు మీద నిందితుడి అక్కల పేరు పైన రిజిస్ట్రేషన్ చేయించుకున్న నేపథ్యంలో తరచూ బావ బామ్మర్దుల మధ్యలో గొడవలు జరుగుతూ ఉండేవని, ఈ మేరకు గొర్లను మేపుతుండగా ఉప్పలయ్య బావమరిది కొనకొండ మల్లేష్ అతని భార్య ఉమా ఇరువురు కలిసి పన్నాగంతో తమ వెంట తెచ్చుకున్న స్టీల్ రాడ్డు, కత్తి, సలాక్లతో ఉప్పలయ్య తలపై బలంగా కొట్టగా ఉప్పలయ్య అక్కడికక్కడే క్రిందపడి మృతి చెందాడని, అనంతరం హత్య చేసి ఇరువురు మరణాయుధాలతో తమ బండిపై వెళ్తూ ఊరి చివరన గడ్డివాములో మరణాయుధాలను దాచిపెట్టి వరంగల్ వైపు పారిపోయి గొడ్డు గోదా చూసుకొనుటకు ఉప్పరపల్లిలోని వాళ్ళ ఇంటికి వెళుతుండగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద వారి ఇరువురిని పోలీసులు అరెస్టు చేసి ద్విచక్ర వాహనము, సెల్ ఫోన్ ,స్టీలు రాడ్ ,కత్తి ఇనుప సువ్వా స్వాధీనం చేసుకొనైనదని వెల్లడించారు. ఈ కేసులో నేరస్తులను సకాలంలో పట్టుకున్న రూరల్ సీఐ సర్వయ్య ,ఎస్సైలు కరుణాకర్, నరేష్, రవికిరణ్, దీపిక , కేసముద్రం పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేక ఐపీఎస్ అభినందించారని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**75 కేజీల బియ్యం నూనె డబ్బా వితరణ,**

**గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల జనార్దన్ రెడ్డి, కార్యదర్శి జక్కుల నాగన్న,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 26,**
ఇటీవల మరణించిన కడారు బక్కయ్య కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగల జనార్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జక్కుల నాగన్న తెలిపారు. శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో బక్కయ్య కుటుంబానికి 75 కేజీల బియ్యం ఒక నూనె డబ్బా వితరణ ఇచ్చినట్లు తెలిపారు. ఏ ఆపద వచ్చిన ఒక ఫోన్ కాల్ చేయండి కుటుంబ సభ్యులు లాగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి. చెర్వీరాల నవీన్ కుమార్. బజ్జూరు చైతన్య రెడ్డి. శ్రీ పాద పూర్ణ చారి. చిట్టపు రెడ్డి రాంరెడ్డి. వాసుదేవరెడ్డి. షాగాని రమేష్. బుడిగ రవి. బొల్లు వెంకన్న. తవణం నాగిరెడ్డి. కందుల యాకయ్య. బుర్ర బిచ్చం. బుర్ర అయిలయ్య. లచ్చినారి. బొల్లు సంతు. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**తొవ్వ,కేసముద్రం, జూలై 26**

:ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం మని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాలమేరకు లబ్ధిదారునితో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మొదటి దశలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడుదల మంజూరు కానీ లబ్ధిదారులకురెండో విడుదల తప్పనిసరిగా లబ్ధి చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,బండారు దయాకర్,అల్లం వెంకన్న,కన్నె యాకయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలేపాక నాగరాజు,తరాల సుధాకర్,బాధ్య నాయక్, బాలు నాయక్,జల్లంపల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,దామరకొండ ప్రవీణ్, భూమటి పురుషోత్తం రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,అల్లం నిరంజన్ యాదవ్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,ఎండీ నవాజ్ అహ్మద్,తోట సుధాకర్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తోట అఖిల్,పరకాల కుమార్, ఎండీ రఫీ, ఎండీ సమీర్,యశ్వంత్,ప్రభు, బల్మోహన్,విజేందర్ రెడ్డి,తోట మధు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

**తొవ్వ, కేసముద్రం ,జూలై 26:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆగ్రో రైతు సేవ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి బి ,వెంకన్న, విస్తరణ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు పలు దుకాణాలలో తనిఖీల్లో యూరియా నిలువలు, లైసెన్స్, పిఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డ్, స్టాక్ రిజిస్టర్ , గోదాముల నిల్వలు తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ.. కేసముద్రం మండలంలోని ఎరువుల డీలర్లు స్టాక్ బోర్డు, గోదాం బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్ మిషన్ సమానంగా ఉండేటట్లుగా ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల డీలర్లు ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని బిల్లుల మీద సంతకాలు తీసుకోవాలని ఎవరైనా డీలర్లు బ్లాక్ మార్కెటింగ్ పాల్పడిన అధిక ధరలు విక్రయించిన నిత్యవసర వస్తువుల చట్టం 1955 ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .రైతులు ఆధార్ కార్డు ,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకెళ్లి యూరియా ఇతర ఎరువులను కొనుగోలు చేయాలని, నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని అది కూడా గ్రాన్యులర్ యూరియా వలె పనిచేస్తుందని, కేసముద్రం మండలంలో యూరియా నిల్వలు 389



మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని 1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల వద్ద 210 మెట్రిక్ టన్నులు,2) ప్రైవేట్ ఫెర్టిలైజర్, సీడ్స్ దుకాణాల వద్ద 179 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని విడుదలవారీగా మండలానికి యూరియా వస్తుందని రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలకు మోతాదులో మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల షాపుల డీలర్లు, నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లను అకస్మిక తనిఖీ చేసిన - అదనపు కలెక్టర్**



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 26**

హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ల పై సంబంధిత శాఖల ఉద్యోగులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ( స్థానిక సంస్థలు) అన్నారు.శనివారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆయన ఆదేశించారు,కేజీబీవీ,తెలంగాణ మోడల్ స్కూల్లలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించారు, విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు,తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని, సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, ఆరోగ్య, మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని ఆయన తెలిపారు,పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో సింగారపు కుమార్, ఎంపీ ఓ బానోతు పద్మ, వైద్యురాలు శారద, ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత, ఉపేందర్ రావు ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం

**మండల వ్యవసాయ అధికారి ఎస్.కె యాస్మిన్**

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 26**

మండలంలో ఎరువులు విక్రయించే డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే షాపులలైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఎస్ కే యాస్మిన్ షాపుల యజమానులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నీ పలు ఫెర్టిలైజర్ షాపులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో భాగంగా ఎరువుల నిల్వలను,ఈ పాస్ మెషిన్ లో గల స్టాక్ వివరాలు , స్టాక్ రిజిస్టర్ లనుపరిశీలించారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎంఆర్పి రేటుకే ఎరువుల ను రైతులకు విక్రయించాలని ఎరువులను అధిక ధరల కు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా.రైతులు అవసరం మేరకు యూరియా ఎరువు ను వాడాలని అధికముగా వాడటం వల్ల భూ సారం దెబ్బతిని



భవిష్యత్తు కాలంలో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, వాతావరణం కలుషితం అవుతుందని రైతులకు సూచించారు, రైతులు నానో యూరియా వాడటం వల్ల పర్యావరణానికి మేలు చేస్తుందని పంటకి లాభసాటి గా ఉంటుందన్నారు.. మండలం లోని రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మండలం లో నీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ షాపు లలో 256 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని యూరియా కావలసిన రైతులు తమ సొసైటీ పరిధి లో తీసుకోవాలని కోరారు ఈ తనిఖీలో ఏ ఈ ఓ లు తదితరులున్నారు.

# తాహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవిన్యూ అడిషనల్ కలెక్టర్



**బయ్యారం,తోవ్వ,జులై 26.**

మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం మహబూబాబాద్ జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బందికి తగు సూచనలు అందించారు. గతంలో మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధించిన బాధితులకు నోటీసులు ఆన్లైన్ పోర్టర్ల లో నమోదు చేయాలని, కార్యాలయంలో సిబ్బంది త్వరితగతిన పనులు చేయాలని, సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ నాగరాజు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సందీప్, ఉపేందర్,జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సిఎం

**-తాటికొండ రాజయ్య**



**బయ్యారం,తోవ్వ,జులై 26.**

ఆమోదయోగ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అమలు కాని హామీలు అమలుపరిచేందుకు నానా అవస్థలు పడుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య అన్నారు.శనివారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బానోతు హరిప్రియ నాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా వారి వెంట పడతామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి, సిఎం రేవంత్ రెడ్డి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అంగోత్ బిందు,ఐలయ్య ,మురళికృష్ణ,సత్యనారాయణ,జరపుల శ్రీను,సునీల్, కోర్స నరేష్, వీరబాబు,కొండల్ శ్రీను, శోభన్,దావా శ్రీకాంత్,కంబాల లెనిన్,కీర్తి ఉదయ్,సతీష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు

**-అవసరానికి మించి యూరియా వాడకం**

**-నిల్వచేయడం చేయకూడదు - -వ్యవసాయ అధికారి రాంజీ**



**బయ్యారం,తోవ్వ,జులై 26.**

బయ్యారం మండలంలోనీ రైతులు యూరియా వాడకంలో మెలుకువలు పాటించాలనీ,అనవసర యూరియా నిల్వలు చేసుకోకూడదు మండలంలోని అన్ని షాపులలో, పాక్స్ సెంటర్స్‌లో సరిపడ యూరియా నిల్వలు ఉన్నాయనీ రైతులు గమనించగలనీ వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు.ఎవరైనా కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.రైతులు కూడా తమ అవసరానికి అనుగుణంగా యూరియా స్వయంగా ఆధార్ కార్డుతో బయోమెట్రిక్ పద్దతిలో మాత్రమే కొనుగోలు చేసుకోవాలన్నారు.దీనిలో భాగంగా బయ్యారం మండలంలో శనివారం కొత్తపేటలోని దివ్య ఫర్టిలైజర్, సాయిబాబా ట్రేడర్స్, మదీనా షాప్స్,రామచంద్రపురంలోని సన ట్రేడర్,శ్రీ రామ ఫర్టిలైజర్స్,పాక్స్ బయ్యారం 6 షాపులను తనిఖీ చేశారు.ఎరువుల షాపుల యజమానులందరికి స్టాక్ బోర్డు,బిల్ బుక్స్, ఈపాస్ మిషన్,అన్ని సరిగా మైటైన్ చేసుకోవాలని రైతులందరికి యూరియా బయోమెట్రిక్ పద్దతిలో మాత్రమే అమ్మకాలు జరపాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ పోటీ

## డి.ఎస్.పి రాష్ట్ర నాయకులు నల్ల నరేందర్



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జులై 26**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో శనివారం ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బందెల అశోక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నల్ల నరేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన విధంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు గ్రామాల్లో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్,వార్డ్ మెంబర్లు పోటీ చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ధర్మ సమాజ్ పార్టీ రామన్నపేట ప్రజలందరికీ వారి సమస్యలు తీర్చడానికి వారికీ కావలిసిన విద్య వైద్యం, ఉపాధి కల్పించడానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందని, పార్టీ ఎజెండానే మొదటగా ప్రతి వ్యక్తికి ఉచితంగా విద్య ఉచితంగా వైద్యం మరియు ఉపాధి కల్పించడం అని, అన్ని అవకాశాలను యువతకు ఉపాధి కాల్పిస్తామని తెలియజేశారు. పార్టీ కార్యకర్తలందరు రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయుటకు సిద్ధంగా ఉండాలని భవిష్యత్ కార్యాచరణనువివరించారు. యువత ఎక్కువగా పోటీచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బందెల అశోక్, ప్రధాన కార్యదర్శి జినుక గోవర్ధన్, సీనియర్ నాయకులు గాదె రమేష్, ఉపాధ్యక్షులు మేడి మల్లేష్, శ్రీరాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకో ఫ్రెండ్లీ గణేష్ ఐడల్‌పై విద్యార్థులకు అవగాహన

**యాదాద్రి జిల్లా: యాదగిరిగుట్ట: తోవ్వప్రతినిధి :జులై 26**

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యాదగిరిగుట్టలో శనివారం ఎకో ఫ్రెండ్లీ గణేష్ ఐడల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య హాజరై గణేష్ మట్టి విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించని గణేష్ విగ్రహాలను ఎకో ఫ్రెండ్లీ గణేష్ విగ్రహాలు అంటారని తెలిపారు. ఇవి సాధారణంగా మట్టి ,సహజ రంగులు, సేంద్రీయ పదార్థాలతో తయారు చేయబడతాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. పర్యావరణానికి హాని కలిగించవని అన్నారు. పర్యావరణ అనుకూల గణేష్ చతుర్థిని జరుపుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడంలో సహాయపడవచ్చు అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సబేరా, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్పులతో తెలంగాణ జాగృతి

**కంటెంట్ లేనోడే తిట్లకు దిగజారుతడు - తెల్లబట్టలు వేసుకుంటేనే లీడరా**

**యువతకు రాజకీయ శిక్షణ లో ఎమ్మెల్సీ కవిత సంచలన వాక్యాలు**

**ఆగష్టు 6 న జంబో జాగృతి కమిటీ ఏర్పాటు - రాజకీయ పార్టీ పెట్టాలనే సంకేతాలు ఇస్తున్నారా**




**తొవ్వ డెస్క్ ,జులై 27:**

తెలంగాణ జాగృతి ని కొత్త సంస్థగా మార్చేందుకు ఆలోచనలు చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 6వ తేదీన ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జంబో కమిటీలు వేయబోతు న్నామని వెల్లడించారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన 'లీడర్' శిక్షణా తరగతులకు హాజరైన కవిత ఈ సందర్భంగా సంచలన వాక్యాలు చేశారు .. జంబో కమిటీల ఏర్పాటు తర్వాత ప్రతి జిల్లాలో నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరిలో నాయకుడు ఉంటారు. ఆ నాయకత్వ లక్షణాలను పెంపొంది ంచుకుని సమాజం మంచి కోసం ఉపయోగించుకోవడానికి తెలంగాణ జాగృతి ఒక వేదిక కావాలన్నారు.నవతరం లీడర్లకు జాగృతి అండ సమాజంలో మార్పు తేవడంలో రాజకీయాలు ఓ మార్గం అని, పాలిటిక్స్ లోకి రావాలనుకునే వారికి, ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేదు అనుకునే వారికి మీ వెనక తెలంగాణ జాగృతి అండగా ఉంటుందన్నారు. కంటెంట్, క్యాలిబర్, లాజిక్ లేనోడే తిట్లకు దిగజారుతాడని కవిత అన్నారు. ఎన్ని తిట్లు తిడితే అన్ని వ్యూస్ వస్తాయని యూట్యూబర్ల అండ కూడా వాళ్లకే ఉంటుందన్నారు. పక్కవాడిని కొట్టకుండానే వాడిలోని ఆలోచనను తుంచేసేంత పదునుగా తెలంగాణ జాగృతి పని చేయాలన్నారు. పదిమందిని లీడ్ చేయాలంటే ఇన్నర్ ఇంజనీరింగ్ ఉండాలిమనసులో గట్టిగా అనుకుని బయలుదేరితే మనల్ని ఆపే దమ్ము ఎవరికి లేదని తెలంగాణ జాగృతి బిడ్డలు ఎంతదూరం అయినా వెళ్తారునేడు రాష్ట్రంలో సోషల్ మీడియాలో పోస్టు పెడితే జైల్లో పెడుతున్నారు రాష్ట్రంలో పిరికి ముఖ్యమంత్రి ఉన్నారుసక్సెస్ కు ఒక్క హార్డ్ వర్క్ మాత్రమే కష్టం,టైమ్



మిమ్మల్ని లీడర్ చేస్తుంది సామాజిక అవగాహన, సమాజం పట్ల కృతజ్ఞత ఉండాలి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను తీసివేస్తే మేధావులు మాట్లాడటం లేదు అందుకే తెలంగాణ జాగృతి బాధ్యత తీసుకుందిబనకచర్లపై మేధావులు మాట్లాడటంలేదు మేధావులు ప్రభుత్వాన్ని చూసి ఎందుకు భయపడుతున్నారు మన నీళ్లు ఏపీకి వెళ్తే మేధావులు ఎక్కడినుంచి తెలంగాణకు నీళ్లు తెస్తారు సోషల్ మీడియాను పాజిటివ్ గా వాడాలి తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ఎత్తుకుని మా తెలంగాణ మాకు కావాలని అడిగినం తెలంగాణ జాగృతి కార్యకర్తలకు,నాయకులు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు ఓ పక్క మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, మదర్ థెరిసా, చాకలి ఐలమ్మ, మార్టిన్ లూథర్ కింగ్, చేగువేరాల మంచితనం, పోరాటతత్వం, సమయస్ఫూర్తి అన్ని కలగలిసిన నాయకుడిగా తెలంగాణ జాగృతి నాయకులను సిద్ధం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తెల్లబట్టలు వేసుకున్నంత మాత్రాన లీడర్ కాలేరని సమాజానికి తొలి లీడర్ ఇల్లాలే అని అన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో కన్ఫ్యూజన్ రాజకీయంగా బయట చాలా కన్ఫ్యూజన్ గా ఉందని తెల్లారితే ఎవరు పడితే వారు, ఏది పడితే అది మాట్లాడుతు న్నారని కానీ, తెలంగాణ జాగృతి శ్రేణులకు క్లారిటీ ఉండాలన్నారు. మనం చేసేది అంతిమంగా కేవలం తెలంగాణ బాగుండటం కోసమేనని చెప్పారు. జాగృతి నాయకులు,కార్యకర్తలు తెలంగాణకు చేటు చేసే ఆలోచన చేయరని అదే సమయంలో తెలంగాణకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోరని అన్నారు. నాడు పోలవరం ప్రాజెక్టు కడుతుంటే అడ్డుపడ్డాం, నేడు బనకచర్ల లింక్ ప్రాజెక్టు కడతామంటే చూస్తూ ఊరుకోబోమని కచ్చితంగా ఆపి తీరుతామన్నారు. తెలంగాణ వనరులు, సాంస్కృతి పరిరక్షించడమే ఆలోచనగా జాగృతి పనిచేస్తుందన్నారు. తెలంగాణ రేపటి రాజకీయం ఎలా ఉండాలి, యువ నాయకత్వం, మహిళా నాయకత్వం, బహుజన నాయకత్వం ఎలా పైకి రావాలనే అంశాలపై నిరంతరం పని చేస్తూనే ఉంటామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు

# సార్ల మైసమ్మ ను దర్శించుకున్న మండల ఫోటోగ్రాఫర్లు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జులై 26**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల ఫోటోగ్రాఫర్లు సార్ల మైసమ్మను శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేడపైన ఉపేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి భాష మన సంతోష్ కుమార్, గౌరవ అధ్యక్షులు రుద్ర గణేష్ ,ప్రధాన కార్యదర్శి అశోక్ బాబు, కోశాధికారి శ్రీకాంత్, కుటుంబ భరోసా ఇంచార్జి గణేష్ రమేష్ మహేష్ సంజీవ రవి ఉపేందర్ మహేందర్ శ్రీను భార్గవ్ శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో పోలీసుల తనిఖీలు



**తొవ్వ : 26 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**

వివరాల్లోకి వెళితే సికింద్రాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో దంపతుల ఫిర్యాదుతో పోలీసులు తనిఖీ చేపట్టారు. భర్త వీర్య కణాలతో సంతానం కోరిన మహిళకు, వైద్యురాలు వేరే వ్యక్తి వీర్య కణాలు ఉపయోగించారని ఆరోపణ. DNA టెస్ట్‌లో శిశువు DNA భర్తది కాదని తేలడంతో దంపతులు పోలీసులను ఆశ్రయించారు. దంపతుల ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై కేసు నమోదు చేసిన పోలీస్లు.

## అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్‌లోని జి.హెచ్.ఎం.సి డిప్యూటీ కమీషనర్ - కె.రవి కుమార్

**తొవ్వ : 26 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



వివరాల్లోకి వెళితే ఫిర్యాదుధారునికి చెందిన హొటల్ యొక్క వంటగదిలో తనిఖీ జరిగిన సమయంలో గుర్తించబడిన అవకతవకలకు సంబంధించి హొటల్ ను జప్తు చేయకుండా ఉండటంద్వారా హొటల్ ప్రతిష్టను దెబ్బతీయకుండా ఉండటానికి మరియు భవిష్యత్తులో అట్టి హొటల్ వ్యాపారాన్ని సజావుగా నడిపించుకోవడానికి అతని నుండి రూ.5,00,000/- డిమాండ్ చేసి అందులో నుండి రూ.2,00,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన హైదరాబాద్‌లోని జి.హెచ్.ఎం.సి రాజేంద్ర నగర్ పురపాలక సంఘం, ఒకటవ వలయం యొక్క డిప్యూటీ కమీషనర్ కె.రవి కుమార్.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి. అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ 9440446106) ఫేస్ బుక్ (Telangana ACB), ఎక్స్(@TelanganaACB) మరియు వెబ్ సైట్ ( acb.telangana.gov.in ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును అనిఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును అని అధికారులు తెలిపారు.

## అంతటి వేమన్న గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జులై 26**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి రమేష్ గౌడ్ గారి సోదరుడు అంతటి వేమన గౌడ్ దశదినకర్మ శనివారం బోగారం గ్రామంలో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వేమన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంతటి పద్మ, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,గౌరిగే నరసింహ, పున్న వెంకటేశం ,జిల్లా నాయకులు బద్దుల రమేష్ ,ఎస్కే చాంద్, యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, నాయకులు ఆవుల నరేందర్, కోనూరు శ్రీనివాస్, బొడ్డుపల్లి రాజు ,అంతటి మల్లేశం, మేడి కృష్ణ ,కూనూరు గణేష్, కర్రె శీను ,బద్దుల కుమార్, చెరుకు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కూకట్‌పల్లిలో నకిలీ సర్టిఫికెట్ ముఠా గుట్టురట్టు




**తొవ్వ : 26 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**

హైదరాబాద్ కూకట్‌పల్లిలో నకిలీ సర్టిఫికెట్ ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు వివరాల్లోకి వెళితే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న SOT పోలీసులు.మొత్తం 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు తయారీ చేసినట్టు వెల్లడించారు.నకిలీ సర్టిఫికెట్లతో 22 మందిని విదేశాలకు పంపిన కేటుగాళ్లు.నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా వీసాలు పొందిన వారిపై దర్యాప్తుచేస్తున్న పోలీసులు.

### హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, ఇందిరాకాలనీ, వనపర్తిలో డిజిటల్ తరగతులు

# ప్రారంభించిన జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హరిజనవాడ హెచ్ఎం



**వనపర్తి జులై 26**

హెడ్మాస్టర్ చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ బిలి ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత మరియు వారి మిత్రులు హనీష్, భాస్కర్ మరియు శ్యామల కలిసి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఇందిరా కాలనీ పాఠశాలకు డిజిటల్ తరగతుల కోసం 11 వేల రూపాయల స్మార్ట్ టీవీని బహుకరించడం జరిగింది. ఈరోజు స్మార్ట్ టీవీ ని ప్రారంభించి ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత ని పాఠశాల హెచ్ఎం శ్రీ జి రంగస్వామి ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ జిహెచ్ఎం తో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్ మరియు వసంత , జిటి శ్యామ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర నాయకులు, శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మరియు 5 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాసులు ఈరపోగు అంజి యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇంకా విద్యార్థి నాయకులు భాను, శివ, సుకుమార్ అందరూ కలిసి ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగిందిప్రభుత్వం తరఫునుంచి వచ్చిన స్కూల్ డ్రెస్సు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించిన ఉపాధ్యాయురాలు శ్రీమతి నవనీత ని వారి మిత్రులకు అతిథులందరూ సన్మానించి అభినందించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ టీవీ నిర్వహిం చడానికి బాగా ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులకు పాఠాలు చెప్పడం విద్యార్థులకు సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని ఇలాంటి మంచి ఆలోచనతో డిజిటల్ టీవీ ఏర్పాటుచేసిన ఉపాధ్యాయురాలు నవనిత ని అభినందించడం జరిగింది.ప్రాథమిక పాఠశాలలో పలు సమస్యలను అతిథుల దృష్టికి తీసుకురావడం జరిగింది ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్ ఎన్ ఎస్ యు వై జిల్లా నాయకులు శ్రీకాంత్ పాఠశాల సమస్యలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి దృష్టికి మరియు వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు

# అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- క్షేత్రస్థాయిలో ప్రజలకు అసౌకర్యం కలిగితే సహించేది లేదు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రానీయవద్దని సూచన
- కరోనా సమయంలో రద్దయిన రైలు సర్వీసులను పునరుద్ధరించాలి
- దిశ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- పంచాయతీరాజ్, గ్రామపంచాయతీ సెక్రటరీల పనితీరుపై తీవ్ర అసంతృప్తి
- హాజరైన ఎమ్మెల్యేలు.. సమావేశం దృష్టికి పలు సూచనలు




**భద్రాద్రి కొత్తగూడెం జులై 26**

కొత్తగూడెం:అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని.. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించబోమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హెచ్చరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ( దిశ) సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ఇల్లెందు, పినపాక, భద్రాచలం, వైరా, అశ్వారావుపేట ఎమ్మెల్యే లతో కలిసి.. జిల్లాస్థాయి ఉన్నతాధికాలతో చర్చించారు. నేషనల్ హెల్త్ మిషన్, మధ్యాహ్న భోజనం, సర్వశిక్షా అభియాన్, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ తదితర పథకాల పురోగతి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ టెండర్ల నిర్వహణలో విఫలమవుతుందని ఫలితంగా పలు అభివృద్ధి పనులు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పనితీరు మార్చుకోవాలని.. త్వరలోనే రీటెండర్లు నిర్వహించి పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామాల్లో ఇసుక కొరత రానీయొద్దని.. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ కు సూచించారు. పంచాయతీ కార్యదర్శులపై తీవ్రస్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయని.. స్వయంగా తన దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని.. వారి తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి తీసుకెళ్లాలని సూచించారు. కరోనా సమయంలో ఆపివేసిన పలు రైలు సర్వీస్ లను పునరుద్ధరించాలని రైల్వే అధికారులను కోరారు. వర్షాకాలం కావడంతో పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా.. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. వివిధ శాఖల పనితీరులో లోపాలను వెల్లడించగా.. ఎంపీ స్పందిస్తూ త్వరలోనే అందరూ సరిదిద్దుకోవాలని, ఇకపై లోపాలు కనిపించొద్దని సూచించారు. క్రీడా సామగ్రి అందజేత.. వివిధ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు.. క్రీడా సామగ్రిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. బ్యాటరీ సైకిళ్లను కూడా పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో..: వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిత్యం జనంతో డిప్యూటీ స్పీకర్, డాక్టర్ రాంచంద్రు నాయక్



**మహబూబాబాద్ జులై 26:**

డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రు నాయక్ జనం తో నిత్యం మమేకం అవుతున్నారు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభం శంకుస్థాపనలకు విస్తృతంగా పర్యటిస్తున్నారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజలతో నూతన పద్ధతిలో శ్రమ సంస్కృతిని ఆచరణలో పెడుతూ.. నాట్లేసే మహిళలతో కలిసి బురదలో నట్లు వేసిన దృశ్యం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది. ఉల్లేపెల్లి గ్రామ సమీపంలో వరి నాట్లు వేస్తున్న మహిళలను చూసి తన కాన్వాయ్ ని ఆపారు. మహిళలను ఆప్యాయంగా పలకరించారు, తెల్లటి బట్టలను తృణ ప్రాయంగా భావించి పాయింట్ ను మలిచి బురద పొలంలోకి దిగారు, పాటలు పాడుతూ నాట్లు వేసే మహిళలతో కలిసి చకచకా నాటు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ.. కాలేజీ చదివే రోజుల్లో వ్యవసాయ పనులు ఇష్టంగా చేశానని వారితో అన్నారు అన్నదాత బాగుంటే దేశం బాగుంటుందని అందుకే రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.. ఆ తర్వాత నాట్లు వేసే మహిళలతో సెలవంటూ బయలు దేరి మహిళల్లో ఉత్సాహం నింపారు కంచర్ల గూడెం తండాలో... ప్రైమరీ స్కూల్లో మాలోత్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్ట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ విప్పు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరభద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో

# సందర్శించిన ఓఎస్డి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై26**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఓఎస్డి గోపతి నరేందర్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను అకస్మాత్తుగా సందర్శించారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, స్టేషన్ యొక్క సెక్యూరిటీ విధానంను చెక్ చేసి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడడం జరిగింది. స్టేషన్ సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు నక్సలైట్ల విధివిధానాలపై అవగాహన కలిగి ఉండి సమాచారం సేకరించాలని, విధి నిర్వహణలో అలర్ట్ గా ఉండాలని స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , రాబోవు ఎలక్షన్లకు సంబంధించి గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ రాయలవెంకటేశ్వర్లు, సుజాతనగర్ మాలోత్ రమాదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరూరు రజక సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జులై 26**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం రజక సంఘం అధ్యక్షునిగా ఎలిమినేటి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు ఎలిమినేటి రమేష్ ,బాసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గా ఎలిమినేటి యాదగిరి, ఎలిమినేటి వెంకటేశం, జనరల్ సెక్రెటరీ గున్నాత్ పల్లి మల్లేశం, కమిటీ సభ్యులు బాసాని సాయిలు, గోరుగంటి రాజు, వెలిమినేటి బాలరాజు, వెలిమినేటి శ్రీనివాస్, వెలిమినేటి నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రజక కుల పెద్దలు బాసాని మధుసూదన్,వెలిమినేటి సాయిలు,వెలిమినేటి చెన్నయ్య,వెలిమినేటి పెద్ద చెన్నయ్య, వెలిమినేటి లచ్చయ్య,వెలిమినేటి అబ్బయ్య, వెలిమినేటి వెంకటేశం, వెలిమినేటి సురేష్ కుమార్, వెలిమినేటి రాము ,పైల్ల సురేష్,వెలిమినేటి రాజు, బాసాని మచ్చేష్, బాసని మచ్చ గిరి, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అవార్డు గ్రహీతను సన్మానించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై 26:**

నర్సంపేట జూనియర్ కాలేజ్ అభివృద్ధి చేసి, విద్యార్థుల ఎదుగుదలకు సౌకర్యం కల్పించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లి నర్సంపేట ప్రిన్సిపల్ సంపత్ కుమార్ రాష్ట్ర బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు తీసుకున్న సందర్భంగా వారిని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ 303 పుల్లూరి శ్రీనివాస్ గౌడ్. మర్యాదపూర్వకంగా కలిసి 1984-86 విద్యార్థుల తరుపున సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత సెప్టెంబర్ లో 1984- 86 GJC SSC బ్యాచ్ సభ్యులు మరియు 1983- 84 SSC బ్యాచ్ సభ్యుల నుండి 85000/- రూపాయల విలువైన మధ్యాహ్న భోజనం సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత సేవలందించాలని తెలిపారు.

## కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, జూలై-26,**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయ శంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్‌బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

